




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 20, జూన్, 2025

వివరాలు 2 లో..

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని బంగారు చిలక గ్రామంలో ఉన్న చెరువును ఆక్రమించుకుని ఓ వ్యక్తి జామాయిల్ సాగు చేస్తున్నాడు.ఈ విషయాన్ని తెలుసుకున్నఇరిగేషన్ డి ఈ రాంబాబు ఆదేశాల మేరకు ఏ ఈ హుస్సేన్ గురువారం చెరువును పరిశీలించారు. ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు.అయితే చెరువును ఆక్రమించుకున్న సదరు వ్యక్తిని సైతం అక్కడికి పిలిపించి ప్రశ్నించగా రికార్డుల ప్రకారం చెరువు హద్దు ఎంత మేరకు ఉందో ఆ మేరకు తను నాటుకున్న ప్లాంటేషన్ ని తీయించి వేస్తానని చెప్పారు అయితే ఇదే విషయమై రైతులు సదరు వ్యక్తిని ప్రశ్నించగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయకట్టు రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

- ఆక్రమించుకుని జామాయిల్ సాగు
- పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు...



# చెరువు కబ్జా...




## ఇక మా వల్ల కాదు

# బాబోయ్..!

- పంచాయతీ నిర్వహణ పట్ల చేతులెత్తిస్తున్న కార్యదర్శులు
- ఏడాదిగా పంచాయతీలకు నిధులు రాని వైనం
- గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి

వివరాలు 2 లో..

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): నిధులు లేక పంచాయతీ నిర్వహణ బాధ్యతలు ఇక మావల్ల కాదని గ్రామపంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన దగ్గర నుండి ఇప్పటివరకు పంచాయతీలకు రావలసిన నిధులు రాకపోవడంతో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏడాదిన్నర కాలంగా నిధులు లేకపోయినా ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం ప్రతి ఒక్క విధులను వంద శాతం చేపడుతూ పంచాయతీ కార్యదర్శులు ముందు సాగుతూ వెళ్లారు. గడిచిన ఏడాది కాలం నుండి ఎన్నో అప్పులు చేసి ట్రాక్టర్ కు, డీజిల్, త్రాగునీటి సరఫరాకు, వీధిలైట్లను అమర్చడంతోపాటు అనేక అవసరాలను తమ జీతాల నుండి వెళ్లదీసుకుంటూ వస్తున్నామని గ్రామపంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఇప్పటివరకు ఏదో విధంగా గ్రామపంచాయతీలను నడిపించామని ఇక మావల్ల కాదంటూ కార్యదర్శులు వాళ్లు ఉన్నతాధికారులకు నిర్మోహమాటంగానే చెప్పుకొస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు

# త్వరగా నిర్మించుకోవాలి





- 4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ
- ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు
- ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

7లో



## వ్యవసాయ యోగ్యమైన

# ప్రతీ ఎకరాకు రైతు భరోసా

కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



7లో

## జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలం

- ఈనెల 26న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలంపాట
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





## 12 మంది మావోయిస్టు

# లొంగుబాటు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్)- మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు లొంగిపోయారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. గురువారం హేమచంద్రపురంలోని జిల్లా సాయుధ దళాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులైన మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగుబాటు బాటపడు తున్నారని ఆయన స్పష్టం చేశారు.

2లో

# ఇక మా వల్ల కాదు బాబోయ్..!

మొదటి పేజీ తరువాయి

జీతాల నుంచి గ్రామ పంచాయతీలకు ఖర్చుపెడితే కుటుంబాలను పోషించుకునేదెలా అని అంటున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 589 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో భాగంగా మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలన చేపట్టారు. జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. పంచాయతీలకు పాలకవర్గాలు లేక నిధులు విడుదల కాక బయట నుంచి అప్పులు చేసి గ్రామాలలో పనులు చేయిస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన దగ్గర నుండి పంచాయతీలకు అటు కేంద్రం నుంచి గాని రాష్ట్రం నుంచి గాని నిధులు సక్రమంగా పడకపోవడంతో పంచాయతీలలోని అవసరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి జీతభత్యాలకు సంబంధించిన సొమ్మును ఖర్చు చేస్తూ వస్తున్నారు. ఒకటి, రెండు నెలలు అయితే ఏదో ఒకలాగా భరిస్తారు కానీ ఏడాది పొడుగునా భరించాలంటే వాళ్ళ కుటుంబాల పోషణ పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఇంటి అద్దెలు, రేషన్, నిత్యవసరాలు, పిల్లల స్కూల్ ఫీజులు తదితర మరి ఇవన్నీ ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కార్యదర్శులకు వచ్చేది అరకొర వేతనాలు అందులో నుంచి గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్, త్రాగునీటి సరఫరాలకు సంబంధించిన మరమ్మతులు ఏమైనా ఉంటే వాటికి ఖర్చులు, స్పేర్ పార్ట్స్ కావలసిన ఖర్చులు కార్యదర్శులకు సొంతంగా పెట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఏడాది కాలంగా పంచాయతీ కోసం అందిన కాడికి అప్పులు చేసి కార్యదర్శులు ఆ అప్పులు తీర్చలేక పంచాయతీలలో నిధులు లేక ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. కార్యదర్శులు అందరూ మా వల్ల కాదు బాబు అంటూ ఉన్నతాధికారుల ముందు వారి గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శులు కష్ట నష్టాలను గమనంలోకి తీసుకొని పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు వెంటనే ఇవ్వాలని కార్యదర్శులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# చెరువు కబ్జా ...

మొదటి పేజీ తరువాయి

**ఏఈ హుస్సేన్ వివరణ**

బంగారు చేలక వద్ద ఉన్న జివ్వ కోయకుంట చెరువును పరిశీలించడం జరిగిందన్నారు. అయితే ప్రకారం చెరువు విస్తీర్ణం ఎంత ఉంటుందో అంత భూమి తీయడం జరుగుతుంది. ఒకవేళ ఆక్రమణకు అయితే ఆ భూమిని కూడా రికవరీ చేస్తామన్నారు. సదరు వ్యక్తిని ప్రశ్నించగా అతని వద్ద పట్టా ఉందని తెలిపాడు .అయితే తన వద్ద ఉన్న రికార్డులు ప్రకారం అతని భూమి సంబంధించిన హద్దులు, చెరువు హద్దులను నిర్దేశించడం జరుగుతుంది. అయితే మత్తడి లెవెల్ ఏ మేరకు ఉంటుందో ఆ మేరకు సరిచూసుకొని చెరువు విస్తీర్ణాన్ని కొలవడం జరుగుతుంది అని తెలిపారు. అయితే పక్కనే ఉన్న భూమిలో సగం వరకు చెరువు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందన్నారు.

# 12 మంది మావోయిస్టు లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

లొంగిపోయిన 12 మంది దగ్గర నుంచి 12 ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది ఆదివాసి ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 294 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. దాదాపుగా మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గిపోయాయని ఆయన తెలిపారు. వారి సంచారం చత్తీస్గఢ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దులకు మాత్రమే పరిమితమైందని అన్నారు. మావోయిస్టు దళాలకు ఎలాంటి సహాయ, సహకారాలు అందించవద్దని ఆయన సూచించారు. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టు సభ్యులు అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. లొంగుబాటుకు సిద్ధంగా ఉన్న వారు దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో గానీ, తమ బంధువుల ద్వారా గాని పోలీసు అధికారులను సంప్రదించవచ్చునని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ ముకేశ్ కుమార్ సింగ్, 141 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ ప్రతాప్ పుర్తి, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ ఆపరేషన్స్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలం

**ఈనెల 26న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలంపాట**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్ సూర్య మేజర్ న్యూస్) - జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు, సిపియు లు, కీబోర్డులు, మౌస్లు, యుపిఎస్ లు, ట్యాబ్ లు, యాపిల్ ఐ ప్యాడ్ లు, ఇన్వర్టర్, ఇన్వర్టర్ బ్యాటరీలు, డ్రాగన్ లైట్లు, టార్చ్ లైట్లు, క్లోత్ టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు, బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రికి వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేలంపాటలో ఆసక్తి గల వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఐ అడ్మిన్ షేక్ లాల్ బాబుని సంప్రదించగలరని తెలిపారు.

# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఇల్లందులో మోటార్ సైకిల్ ర్యాలీ**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 21,22 తేదీలలో నిజామాబాదులో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఇల్లందులో టియుసిఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ జిసిసి కార్యాలయం నుండి గోవింద్ సెంటర్ కొత్త బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది.అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్లో ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య జిల్లా సహాయ కార్యదర్శి, షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జూన్ 21న నిజామాబాద్‌లో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈసభలో టియుసిఐ జాతీయ అధ్యక్షులు అమ్రీష్ పటేల్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, కే సూర్యం ఎస్ఎల్ పద్మ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సభలకు అన్ని రంగాల కార్మికులు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. జూన్ 22న తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడిన 600 మంది ప్రతినిధులతో మహాసభ ప్రారంభమవుతుందని వారు తెలిపారు.ఈ ప్రదర్శనలో టియుసిఐ ఏరియా నాయకులు బొల్లి సీతారాములు బోళ్ళ రవి, హమాలి యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు వీరన్న పిల్లి మల్లేష్, వేముల గురునాథం, దుర్గ మహేష్ సదా, మోటం సంపత్, చంద్ర మౌళి, సందీప్, వెంకటేష్ బాలాజీ నందు, భాజ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన దార్తి అబజన్ పథకంపై అవగాహన సదస్సులు

**ఏజెన్సీలో 10మండలాలు 11 గ్రామాలలో సంబంధిత అధికారులతో క్యాంపులు ఏర్పాటు**

**భద్రాచలం ఐటిడి ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్..**




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 10 మండలాలలో 11 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు నమోదు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు బూర్గంపాడు,చర్ల, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి, పినపాక, సుజాతనగర్, మండలాలలో గ్రామపంచాయతీ, ఎంపీపీ పాఠశాలలో,11 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 2008 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్దన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం పేర్లు నమోదు చేసుకోగా,854 మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు ఆలయంలో టెండర్ -కం-బహిరంగ వేలములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో శుక్రవారం ఉదయం 11.00 గం॥ల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసి ఫంక్షన్స్ హాల్స్ లీజుహక్కుకై ఆన్లైన్లో రూ.2000/- చెల్లించి టెండరు దాఖలు చేసుకోవలయును. కొత్త కాంప్లెక్స్లోని షాపులను, పాత కాంప్లెక్స్ లోని షాపు నెం- 04, తలనీలాలు ప్రోగుచేసుకొను, చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు పూలు, పూలదండలు అమ్ముకొనుటకు, ఫోటోలు తీసుకొను హక్కు లీజులు, లైసెన్సుహక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకము, పాత షాపు నెం-1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు మరియు శ్రీ శివాలయంలోని కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు హక్కు తేది : 2025 జూన్ 21నుండి 2025 అక్టోబర్ 19 వరకు కాలపరిమితికి గాను సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. శుక్రవారం ఉదయం 10 గం॥ల వరకు రూ.200/- లు చెల్లించి షెడ్యుల్ పొందవలయును. ఉదయం 10.30 గంటలకు షెడ్యుల్ నందు చూపబడిన విధంగా ధరవత్తు డి.డి జతపరచి టెండర్ వేసి బహిరంగ వేలము పాటలో పాల్గొనాలి.

## ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలలో అధిక ఫీజులు తగ్గించాలి

### ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నిరసన ప్రదర్శన



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** - పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల యజమాన్యం విద్యార్థుల వద్ద నుండి వసూలు చేస్తున్న అధిక ఫీజులను తగ్గించాలని అదేవిధంగా పుస్తకాల షాపుల్లో కూడా అధిక ధరలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ ఎస్ యు ఐ),యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద నుండి బయలుదేరిన ఈ ప్రదర్శన పాత బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్‌ల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుంది. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విద్యార్థి, యువజన సంఘ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

## డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**- వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ , డాక్టర్ ఎస్. జయలక్ష్మి (డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ , కొత్తగూడెం-భద్రాచలం) డాక్టర్ చైతన్యతో కలిసి భద్రాచలంలోని డీ-అడిక్షన్ సెంటర్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంలో, అధికారులు రోగులతో సంభాషించి వారి చికిత్స అనుభవాలను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను అంచనా పరిశీలించి అంచనా వేశారు.కేంద్రం ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఉదయ్ అనుసరిస్తున్న చికిత్సా ప్రోటోకాల్‌ల అవలోకనాన్ని అందించారు. వ్యసనం నుండి కోలుకోవడంలో సహాయపడటానికి వివిధ వైద్య మానసిక సహాయ విధానాలను ఎలా అందించాల నే కొన్ని సూచనలు అందించారు.రోగులు వారి వైఖరులు, ప్రవర్తనలను మార్చుకోవడంలో కౌన్సెలింగ్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇది వారి దీర్ఘకాలిక కోలుకోవడానికి చాలా అవసరమన్నారు.ఈ పర్యటనలో డిప్యూటీ .డిఈఎంఒ . ఎండీ ఫైజ్మోహియుద్దీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి

### ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**- ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని న్యూ గొల్లగూడెం కిడ్స్ పార్క్ పాఠశాలలో గురువారం ఎనిమిదో తరగతిని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటు విద్య సంస్థలు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవా దృక్పథంతో తమ విద్యా సంస్థలను కొనసాగించాలని సూచించారు. పట్టణంలోని కిడ్స్ పార్క్ పాఠశాల మెరుగైన విద్యను అందించి విద్యార్థుల భావిజీవితానికి బాటలు వేయాలని, ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణంలో కిడ్స్ పార్క్ పాఠశాల స్థాపించి పేద విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణ చారి, దుర్గ, నేరెళ్ల రమేష్, ముత్యాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా,ఇరాన్‌లకు భారత్ అండగా నిలవాలి

### ఇజ్రాయిల్ మారణ హోమాన్ని ఆపాలి...

### యుద్ధం వద్దు శాంతి ముద్దు..

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సిపిఎం..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)**- సామ్రాజ్యవాద దేశం అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతున్నదని, నేడు ఇరాన్ పై కూడా దాడులకు తెగబడిందని ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అమరవీరుల స్థూపాల వద్ద పాలస్తీనా సంఘీభావం గా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నేపథ్యంలో వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ పాలస్తీనా, ఇరాన్ ల పై మారణ హోమాన్ని, యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. గత 20 నెలలుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ బాంబు వైమానిక దాడులతో పాలస్తీనాలో ఇప్పటికే దాదాపు 50 వేల మంది మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలని ఇజ్రాయిల్ తో అన్ని సైనిక భద్రత సహకారాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గత అనేక ఏండ్లగా భారతదేశం పాలస్తీనా,ఇరాన్లకు సానుకూలంగా ఉండేదని నేడు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నోరు మెదపకపోవడం దారుణమన్నారు. పాలస్తీనా,ఇరాన్ లకు భారతదేశం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అమెరికా అండతోనే ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడుతుందని ఇటీవల కాలంలో ఇరాన్ పై సైతం యుద్ధాన్ని ప్రకటించి బీభత్సం సృష్టిస్తుందని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి దాడు లను ఖండించిన అంతర్జాతీయ చట్టాలను మానవ హక్కులను సైతం ఇజ్రాయిల్ కాలరాస్తుందన్నారు. యుద్ధం వద్దు-శాంతి ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గద్దం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి లక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు కెచ్చల కల్పనలు ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, నకిరికంటి నాగరాజు, కుంజా శ్రీనివాస్ జీవనజ్యోతి అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,భూపేంద్ర, కనకశ్రీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాద కాంక్ష భాగమే పాలస్తీనాపై యుద్ధం





### ఆయుధ వ్యాపారాన్ని విస్తరించేందుకు దేశాలమధ్య చిచ్చుపెడుతున్న ట్రంప్

### ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధంపై మోడీ నోరుమెదపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

### ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కందిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**- ఆయుధవ్యాపారాన్ని విస్తరించుకునేందుకు దేశాల మధ్య చిచ్చుపెడుతూ యుద్ధాలకు అమెరికా ప్రేరేపిస్తోందని, ఇది ట్రంప్ సామ్రాజ్యవాద కాంక్షకు ఇరాన్.. ఇజ్రాయిల్ యుద్ధం పరాకాష్ట అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబ శివరావు విమర్శించారు. వామపక్ష పార్టీల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా గురువారం సంఘీభావ దినాన్ని పాటిస్తూ సిపిఐ, సిపిఎం, న్యూ డెమొక్రసీ కార్యాలయాల నుంచి బస్టాండు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తన చెప్పుచేతల్లో పెట్టుకొని క్రరపెత్తనం చేస్తోందని ఆరోపించారు.రెండు దశాబ్దాలుగా పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ నిరంతర బాంబు, వైమానిక దాడులకు పాల్పడుతూ లక్షలాదిమందికి పొట్టన పెట్టుకుంటూ మారణహోమాన్ని సృష్టిస్తుంటే అంతర్జాతీయ చట్టాలు, మానవ హక్కులు హరించుకుపోతున్న పరిస్థితిలో పాలస్తీనా ప్రజలకు యావత్ ప్రపంచం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ జరుపుతున్న భీభత్సాన్ని నిలిపివేయాలని శాంతి ఖాముఖులు రోడ్డెక్కి ఇతర దేశాలకు స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. అమెరికా ముందు మోకరిల్లే విధానాలకు స్వస్తిచెప్పి ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధంపై ప్రధాని ట్రంపుకు వ్యతిరేకంగా మోడీ నోరువిప్పాలని, యుద్ధం నిలిపివేసి అక్కడి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, న్యూ డెమొక్రసీ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, న్యూ డెమొక్రసీ నాయకులు కె.సురేందర్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐనాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, నేరెళ్ల రమేష్, బోయిన విజయ్ కుమార్,సత్యనారాయణాచారి, యూసుఫ్, షాహీన్, సిపిఎం జిల్లానాయకులు ఏజేరమేష్, బ్రహ్మాచారి,లిక్కి బాలరాజు,ఎస్ లక్ష్మి,న్యూ డెమొక్రసీ గౌని నాగేశ్వర్ రావు,కల్తీ వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, ప్రణయ్, మాస్ లైన్ నాయకులు జాటోత్ కృష్ణ, మాచర్ల సత్యం, అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడిగా కుషిని కార్తీక్ నియామకం

### నియామక పత్రం అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌలరాజు



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)**- మాలలు తమ హక్కుల సాధన కోసం కలిసికట్టుగా రావాలని ఆ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ అల్లాడి పౌలు రాజు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం పరిధిలో గల ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశం నకు ఆ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ అల్లాడి పౌల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాల మహానాడు బలోపేతానికి మండలాల బాధ్యులు పనిచేయాలని మండల కేంద్రాల్లో పేరుకుపోయిన మాలల సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేయాలని, మాల జాతికి మాల మహానాడు అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య వస్తే ఆ సంఘం బాధ్యుల దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో భద్రాచలం డివిజన్ మాల మహానాడు అధ్యక్షులుగా కుషిని కార్తీక్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ ,శ్యాము, కనకరాజు, యేసు, శాంతి, రాజు, శామ్యూల్ రాజు, దర్శన్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ



### ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

### వలస ఆదివాసీగూడెంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలో పెనగడప పంచాయతీపరిధిలోని పాలవాగు ఛత్తీస్ ఘడ్ వలస ఆదివాసీగూడెంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతు దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం, మతం పేరిట చిచ్చు పెడుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని అపహస్యం పాలు చేస్తు, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టి దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని,



రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడు కుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ లాంటి నిస్వార్ధపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఆదివాసీలకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, కూరగాయలు, దోమతెరలు, పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు, అలాగే పెరగడం పిహెచ్సి సిబ్బంది సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మతిన్, రామ్మూర్తి, పవన్, ప్రణయ్, చుంచుపల్లి, సుజాతనగర్ మండల యూత్ అధ్యక్షులు అంతడపుల శివ కుమార్, వాంకుడోత్ శివ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, కాశబోయిన గాయత్రి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల ఉపాధ్యక్షులు మాలోత్ శివ, గడ్డిగుట్ట నరేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు జీడీ సందీప్, మహేష్, మౌనిష్, లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో లోక్ సభ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, పెదబాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ రాహుల్ గాంధీ ప్రజల ఆశాజ్యోతిగా ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో



యాత్ర ద్వారా దేశ ఐక్యత కోసం అసాధారణ కృషి చేశారని ప్రశంసించారు. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా సుమారు 4000 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన రాహుల్ నాయకత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ యాత్ర దేశంలోని వివిధ వర్గాల ప్రజలను ఒకతాటిపైకి తెచ్చిందని, రాహుల్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, సుజాతనగర్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, రావి రాంబాబు, ఆకునూరి కనకరాజు, గొల్ల శ్రీను, జానీ భాయ్, పోస్ట్ ఆఫీస్ వాసు, మహిళ నాయకులు హైమవతి, జోగు రమాదేవి, ఆకునూరి సుప్రియ, కాశబోయిన గాయత్రి యూత్ కాంగ్రెస్ శ్రేణులు గులాం మతిన్, రామ్మూర్తి, ప్రణయ్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

# శభాష్

### వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సేవలు అద్భుతం

### సిబ్బందిని అభినందించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ .

### వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు

### మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపు







పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా అంకిత భావంతో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గురువారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపాత్రులలో అన్ని వార్డులను, ఓపి రూమ్స్, దయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. యాభై పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకల ఆసుపత్రి స్థాయిలో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్తో కలిసి పాల్వంచ పట్టణంలో ఒక ఫంక్షన్హాల్లో జిల్లాలోని భద్రాచలం, చర్ల, అశ్వారావుపేట, బుర్గంపాడు, మణుగూరు,ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారీ నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావంతో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తి లో వైద్య సిబ్బంది కు మాత్రమే ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరింటెంట్లు, ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా రవి బాబు, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు, నర్సింగ్ ,పారామెడికల్ ,సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని పాత తడికలపూడి గ్రామానికి చెందిన పాస్టర్ బట్టు దేవరాజ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మండల పరిధిలోని పలువురు పలు చర్చిల పాస్టర్లు గురువారము ఆర్థిక సహాయం అందజేసారు. టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు. కుటుంబ.పరిస్థితిని పాస్టర్ ఆరోగ్య పరిస్థితిని గమనించి అనారోగ్యముతో బాధపడుతున్న వారి కొరకు ప్రార్థన చేసి,మండలంలోని పాస్టర్స్ సహకారంతో ఆర్థిక సాయం రూ 6 వేలు అందజేసారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ప్రెసిడెంట్ జి రాజు రామ్ చందర్, సెక్రెటరీ టి బోయాజ్, జాయింట్ సెక్రటరీ ఎం మార్కు, సభ్యులు బి అబ్రహం, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న అన్ని గ్రామ పంచాయితీలు మున్సిపాలిటీల ఎదుట బిఆర్ఎస్ ధర్నా



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 23న ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల, మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించబోతున్నట్లు మాజీ శాసనసభ్యులు హరిప్రియ హరి సింగ్ నాయక్ తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు ఆదేశాల మేరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలనీ,సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలనీ, మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలనీ,వీదిలైట్లు వెంటనే వేయించాలన్నారు. ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలనీ,దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలనీ,పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమాలు నిర్వహించినట్లు హరి ప్రియ తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలి అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా గ్రామ, మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ పార్టీ ధర్నాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమాలు గ్రామ అధ్యక్షుని నాయకత్వంలో అందరిని కలుపుకొని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేత గిరిబాబు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కాకర్ల పంచాయతీ దుబ్బతండ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ లావుడియా ప్రసాద్ గుండెపోటు తో మరణించారు. సమాచారం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ప్రసాద్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రసాద్ కుటుంబ సభ్యులను గిరిబాబు పరామర్శించారు. గుండెపోటుతో మరణించిన ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గిరిబాబు కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, సొసైటీ డైరెక్టర్ లకావత్ హేమ్లా, గురునాథం, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలకు శిక్షణ



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో శ్రీ సాయి బాలాజీ మండల సమైక్య ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల పదాధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పి ఎస్ రమాదేవి, వి రమ పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం ఎండి మీరాబి మాట్లాడుతూ గ్రామ సంఘాలు సేవాభావంతో పనిచేయాలని, సంఘాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని మీటింగ్ మినిట్స్ లో నమోదు చేసి పూర్తి పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ఎం సీత, సీసీలు శ్రావణి, నిర్మల, జ్యోతి, మహిళా సంఘాలు, తదితరులు, పాల్గొన్నారు.


# యాదవులకు మున్నూరు కాపులకు ఎంబీసీలకు మంత్రి పదవులు ఇవ్వకుంటే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం

## -తెలంగాణ బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారాం యాదవ్ హెచ్చరిక.

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం లో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు బీసీల రిజర్వేషన్లు , మంత్రి పదవుల కేటాయింపు అనే అంశంపై తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలంగాణ రాష్ట్ర బీసీ జన సభ అధ్యక్షులు డి రాజారాం యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్లో కాంగ్రెస్ పార్టీకి యూపీఏ 1 యూపీఏ 2 ప్రభుత్వం నిలబడే విధంగా సోనియా గాంధీ కి సహకరించి నిలబెట్టిన యాదవ జాతి అగ్రనేతలు ములాయం సింగ్ యాదవ్ , లల్లు ప్రసాద్ యాదవ్ లు సపోర్ట్ వల్లనే కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు దేశంలో అధికారం చేపట్టిందని అలాంటి యాదవ జాతిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూడడం యాదవులకు వెన్నుపోటు రాజకీయమే అని , రాహుల్ గాంధీ ఆదేశాలు పాటిస్తానన్న రేవంత్ రెడ్డి యాదవ జాతికి మంత్రి పదవి పోవటం రాహుల్ గాంధీ గౌరవాన్ని పోగొట్టినట్టేనని , యాదవ జాతి తో పాటు కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి వెన్నుదన్నుగా ఉన్న మున్నూరు కాపు కులానికి కూడా ఒక మంత్రి పదవి ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని , బీసీ కులాల్లో నోరు లేని ఎంబీసీ కులాలకు ప్రాతినిధ్యం ఉండేలాగా ఒక మంత్రి పదవి ఎంబీసీలకు కూడా కేటాయించాలని రానున్న క్యాబినెట్ విస్తరణలో ఈ మూడు కులాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . లేనిచో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని ఈనెల 30వ తేదీన యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని ఈ ధర్నాలో అధిక సంఖ్యలో యాదవులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు . ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ , ఎస్బిఐటి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అమరగాని వెంకన్న గౌడ్ , తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు యాదవ్ , యాదవ జేఏసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ యాదవ్ , తెలంగాణ యాదవ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్ , ఉస్మానియా జె.ఏ.సి నాయకులు మధు యాదవ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ , మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్ , యూత్ అధ్యక్షులు





జడ మల్లేష్ యాదవ్ , రాష్ట్ర నాయకులు జంగా సత్యనారాయణ యాదవ్ , ఉపాధ్యక్షులు మీగడ రామారావు యాదవ్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కన్వీనర్ పోడకంటి రాంబాబు , జిల్లా యాదవ సంఘం నాయకులు ధనియాకుల వీరస్వామి యాదవ్ , సారిక రాము యాదవ్ , జడల వెంకటేశ్వర్లు యాదవ్ , దాసరి వెంకన్న యాదవ్ , భారీ రమేష్ యాదవ్, తెల్ల గొర్ల లింగస్వామి యాదవ్ , నూకల మల్లయ్య యాదవ్ , జంగాల రఘురాం యాదవ్ , మొర్రిమేకల అమరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి:-వైరా ఎస్సై పి.రామారావు

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



మారుతున్న పరిణామాల దృశ్య ప్రజలను రకరకాల ఆఫర్లతో రకరకాల మాటలతో మోసపూరితమైన వ్యవహా రాలు చేస్తూ గురుడి కొట్టిస్తున్నారు అలాంటి వారు చెప్పే మాటలు విని అత్యాశకు పోతే మనం మోసపోతాం. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, మీకు బంపర్ ఆఫర్ వచ్చిందని 50% కడితే చాలు అని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్ర జల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని, అని ఎస్సై రామారావు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ రకరకాల స్కీములు పట్ల నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది తెలిపారు., , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని,మీ తెలిపారు అదే సమయంలో మీ మొబైల్ కి ఓటీపీ నెంబర్లు వచ్చాయి ఆ నెంబర్లు చెప్పండి అని అడుగుతారు మరి కొంతమంది మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయింది మీ అకౌంట్ రన్ కావట్లేదు మీ ఎకౌంటు రన్ చేయాలి ఒకసారి మీ వివరాలు చెప్పండి అని అడుగుతారు అప్పుడు ఆధార్ ఫోన్ నెంబర్లు అడుగుతారు అలా అడిగిన ప్పుడు ఎవరు చెప్పకండి అలా ఎప్పుడైతే మనం వార్డ్ నెంబరు ఆధార్ నెంబర్ ఓటిపిలు చెప్పాము మన అకౌంట్ లో డబ్బులు మాయమైపోతాయి అందుకే సైబర్ నేరాలు పట్ల ప్రజలు చాలా ప్రభుత్వంగా ఉండాలని ఆయన అన్నారు.

రకరకాల యాప్ ల నుంచి లోన్లు ఇస్తామని మెసేజ్లు పంపుతారు అత్యాశకు పోయి లోన్లు తీసుకుని ఇబ్బందులు గురికాకండి లోన్లు మీరు కట్టలేని సమయంలో మీ ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టి మిమ్మల్ని బెదిరిస్తారు అందుకే ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి ముఖ్యంగా యువత సైబర్ నేరగల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడాలి ఎందుకంటే అత్యధికంగా యాప్ల విషయంలో తొందరపడి ఇది యువతనని ఆ యువత ముందుగా జాగ్రత్త పడాలని సూచించారు అత్యాశకు పోయి అప్పులు కావద్దు కటకటాలకు పోవద్దని ఎస్సై రామారావు సూచించారు,ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటన ఫిర్యాదు చేయాలని నన్ను చూసించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**వేంసూరు సూర్యా మేజర్ న్యూస్**



మండల పరిధిలో మర్లపాడు పార్టీ కార్యాలయం నందు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు కేక్ కట్ చేసి మిఠాయిలు బాణాసంచా కాల్చిరూ అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలం గాణలో అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేల్ది జగన్మోహన్రావు మొహమ్మద్ ఫైజుద్దీన్ పుచ్చకాయ సోమిరెడ్డి మేడ వెంకటేశ్వరరావు రేగళ్ల శీను గరికిపాటి శ్రీనివాసరావు బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ నాగులు

# జ్ఞాపకార్థం ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**




మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీ. శే. లు ఎనుముల శ్రీను ని స్మరించు కుంటూ వారి కుటుంబ సభ్యులు మనోహర్ జగదీష్ ఉదయ్ కుమార్ సాయి గురువారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారుఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి కీ. కీ. శే. లు ఎనుముల శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంభం సభ్యులకు ధన్యవాదాలు తెలుపారు.

# ఆగి ఉన్న బైక్ ని ఢీ కొట్టిన లారీ

**- తల్లి మృతి, కొడుకుకి తీవ్ర గాయాలు**

**- హెల్మెట్ ధరించడంతో తప్పిన ప్రాణాపాయం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో తల్లి మృతిచెందగా కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని లారీ బైక్ ని ఢీకొట్టడంతో తల్లి గుడికందుల సావిత్రి (60) అక్కడికక్కడే మృతి చెందగా కుమారుడు కోటేశ్వరావుకి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే బోనకల్లు మండలం గార్లపాడు గ్రామానికి చెందిన గుడికందుల కోటేశ్వరావు సత్తుపల్లిలో స్కూల్ అసిస్టెంట్గా పనిచేస్తున్నారు. స్వగ్రామం గార్లపాడు నుండి తన బైక్ పై తల్లి సావిత్రితో కలిసి సత్తుపల్లి కి వెళుతున్నాడు. ఈ క్రమంలో పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామం వద్దకు చేరుకోగానే బైక్ పై ఉన్న లగేజ్ ని సరిచేసుకునేందుకు బైక్ నిలిపివేశారు. ఈ క్రమంలో సత్తుపల్లి పై వెళుతున్న గుర్తు తెలియని లారీ ఆగి వున్న బైక్ ని ఢీ కొట్టడంతో సావిత్రి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. కోటేశ్వరావుకి తీవ్ర గాయాలయ్యాయి. కోటేశ్వరరావు హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తీవ్రంగా గాయపడిన కోటేశ్వరావుని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సావిత్రి మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై ఎస్సై వెంకటేష్ విచారణ చేపట్టారు.

**CHANGE OF NAME**

I, Shaik Mujeeb Ahmed, S/o. Shaik Janimiyan, R/o. 5-6-28, Sri Satya Sankalpa Township, Khammam Rural, Gurralapadu (V), Maddulapalli (Po), Khammam, have Changed my Name to SHAIK MUJEEB. dtd : 19/6/2025

# మహిళ సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### –రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

### –మహిళా పక్షపాతి కాంగ్రెస్, –జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ ంతో లో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని





అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఏకైక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించి నారు, అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, కె సుగుణ, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, నీలవేణి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### – కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ మీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు.మీరు ఇలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు.మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ,మీకు మంచి ఆరోగ్యం,సంతోషం, విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు.ఉచిత బస్సు ప్రయాణం,200.యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కమల్ పాషా,



దూదిపాల రాంబాబు,సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు..

# 150క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**
వైరా లో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా కల్లూరు నుండి గజ్వేల్ కు లారీలో అక్రమంగా తరలిస్తున్న 5 లక్షల రూపాయల విలువైన 150 క్వింటాల్ల రేషన్ బియ్యంన్ని ఎస్సై పి రామారావు పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు లారీ తోపాటు పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు సీజ్ చేశారు పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని రేషన్ అక్రమార్కులు పేదల వద్ద బియ్యాన్ని కొనుగోలు చేసి లారీలో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు పోలీస్ చెక్ పోస్ట్ వాహనాలు తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని లారీని పట్టుకున్నామని ఎస్ఐ పి రామారావు తెలిపారు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు

### – ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని నవీన్ పాల్గొన్నారు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
గురువారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ మరియు ఖమ్మం ఎంపి రామ





సహా యం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మరియు కొప్పుల.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లోక్ సభ పక్షనేత, ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, తమ్మినేని నవీన్.ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ఎం ఎల్ సి లు పొట్ల. నాగేశ్వరరావు మరియు బాలసాని లక్ష్మీనారాయణ, అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ పర్యటన

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి నందు గురువారం నాడు అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ పర్యటించారు. మండల పరిధిలోని కిష్టారం లోని నర్సింగ్ కాలేజీను పర్యవేక్షించి అక్కడి వసతులను పై సమీక్షించి అక్కడి నుండి రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ నందు జరుగుతున్న గ్రామ సభలలో పాల్గొన్నారు. తిరుగు ప్రయాణం నందు యాతాల కుంట గ్రామ గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రము లోని వసతులను పరిశీలించి నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ ను త్వరగా పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. తాళ్లమడ గ్రామపంచాయతీలో పచ్చిరొట్ట పైర్లు సాగు విధానం వరి నారుమళ్ళ పరిశీలన కొబ్బరి ఆయిల్ ఫామ్ పంటలలో అంతర పంటలుగా సాగు చేస్తున్న కోకో సాగు విధానాన్ని పరిశీలించారు.



# నూతి సత్యనారాయణను సన్మానించిన

### :– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్య నారాయణకి టిపిసిసి కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ందుకు స్నానాల లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు నూతి వెంకటేశ్వరరావు (బాబు) ఆధ్వర్యంలో వారి స్వగ్రామం నందు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారి దంపతులను సత్కరించి అభినందనలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి , మాజీ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు దొడ్డ పుల్లయ్య, మల్లు రామకృష్ణ , పొట్లపల్లి నాగేశ్వరరావు, దొడ్డ ఉష రాణి , చిట్టిమోతి వెంకట చారి , మల్లు పట్టయ్య, మదాసు ఉప్పలయ్య, అడుసుమిల్లి గణేష్ , సూరపనేని నాగేశ్వరరావు గారు, షేక్ జెన్ను, పెద్దప్రోలు లక్ష్మయ్య , నరవనేని గోపాలరావు , రంగ జనార్ధన్.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ**

**-ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు**

**-ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడత ల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ఉన్నారు.

# భూ భారతి నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి...

**ఖమ్మం కలెక్టర్- అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ పరిశీలించారు. నేరుగా దరఖాసు_్తలను తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీస ుకోవాలని అధికారులు ఆదేశించారు. ఎన్ని దరఖాస్తు లు వచ్చాయని అన్నిటిని రిజిస్టర్లో ఎక్కించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను భారతి చట్టం నిబంధనల ప్రకారం పరిష్కారం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పాస్ బుక్ ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే ద్వారా పకడ్బందీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఏదులాపురం చెరువు కబ్జాపై ఫిర్యాదులు వస్తున్నాయని వెంటనే సర్వే చేసి కబ్జా కాకుండా ఏదులాపురం చెరువు హద్దులు ఏర్పాటు చేయాలని , చెరువు పక్కన వాక్ వే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు .అనంతరం కలెక్టర్ ఏదూలాపురం చెరువు, మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ కం పంప్ హౌస్ పరిశీలించారు. రాబోయే 10 నుంచి 20 సంవ త్సరాలు కాలానికి ఉపయోగపడేలా చెరువు పరి సర ప్రాంతాలు అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. చెరువు పరిసరాల్లో మొక్క లను నాటి మంచి నీడా నిచ్చే విధంగా చెట్లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులపురం మున్సిపాలిటీ కమిష నర్ ఆల శ్రీనివాసరెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తాసిల్దార్ రాంప్రసాద్, ఆర్ఐ ప్రసాద్, తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది స్థానిక నాయకులు దండి సురేష్ వెంపటి రవి, దండి రంగారావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంగ్ వర్క్ ను పరిశీలించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం. టౌన్ సూర్య న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 తారీకు నుంచి ప్రారంభించిన వందరోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు 46 డివిజన్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన ప్రకారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వందరోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారని అందులో భాగంగా రెండు రోజులుగా మా డివిజన్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులు విధిగా బూట్లు బ్లౌజులు ధరించాలని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్ల పైన వేయకుండా చెత్త బండి ఆటోలలో లేదా ట్రాక్టర్లలో వేయాలని ప్రజలను కోరారు. అందరూ సహకరిస్తేనే వీధులు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జవాన్ శ్రీనివాస్ పారిశుద్ధ్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

## – కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## – పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కూసుమంచి : సూర్య మేజర్ న్యూస్ :**





గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు వేడుక

**-వృద్ధులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ**

**వైరాసూర్యామేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామానికి చెందిన కాంపెల్లి బోసు బాబు,కవితా దంపతుల పెళ్లిరోజును గురువారం ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా వృద్ధులకు పాలు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు.. వృద్ధులచే ఆశీర్వాదం తీసుకున్నారు.. ఏ కార్యక్రమమైనా సామాజిక సేవా కార్యక్రమంతో నిర్వహిస్తామని నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాస్టర్ శాంసన్, వృద్ధాశ్రమ సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు..

సూర్య
www.suryaa.com
శుక్రవారం 20 జూన్ 2025

# ఈనెల 21న జూలూరుపాడు మండల సిపిఐ 13వ మహాసభ

## -మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఈ నెల 21న జరిగే జూలూరుపాడు మండల 13వ మహాసభ ను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గుండెపిన్ని మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజల పార్టీ సిపిఐ అని అన్నారు. సుదీర్ఘ పోరాటాలు,త్యాగాలతో నిర్మితమైన సిపిఐ ఎర్ర జెండా పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుం దన్నారు.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ప్రాంతానికో,వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేసారు.ప్రజలకు న్యాయం చేసేందుకు ఒక్క రోజైనా సిపిఐ పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. ఈ నెల 21న జరిగే మండల మహాసభలో పార్టీ కార్యకర్తలు అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్యఅతిధులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, సీపీఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా హాజరై ప్రసంగిస్తారని గుండె పిన్ని వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా,సీపీఐ నాయకులు కంచర్ల రాఘవేంద్రరావు, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్,శివ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ పాత్ అక్రమణలు తొలగింపు..

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకారించాలి: ట్రాఫిక్ ఏసీపీ








**ఖమ్మం (సూర్య బ్యూరో):** నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా పుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.

కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో.. కిలోమీటర్ల మేర... పుట్ పాత్ ల మీద చిరు వ్యాపా రాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాల్లు, పండ్ల వ్యా పారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహ నాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బం దులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపార ులకు పలు సూచనలు చేశామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. పుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్దానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

# బోనకల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్

**బోనకల్లు– సూర్య(మేజర్ న్యూస్) –**



బోనకల్లు పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5s అమలు,HRMS, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ , పిటిషన్ విచారణకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, భోజనం ప్లేట్స్ అందజేత

**ఖమ్మం, టౌన్ సూర్య న్యూస్:**





ఖమ్మం నగరం చెరువు బజార్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచిత ంగా నోట్ పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్ అందజేశారు. 21 డివిజన్ పెద్దలు చలసాని మధు ఆయన అత్తయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు బెల్టు, టై అందజే శారు. మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు భోజనం ప్లేట్స్ తో పాటు తాగునీరు తాగేందుకు గ్లాసులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆళ్ల శిరీష మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అందిస్తున్న విద్య కన్నా ప్రభుత్వ పాఠశాలలో అనుభవమైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించేందుకు వారి తల్లిదండ్రులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు భోజనం ప్లేట్లు అందజేసిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, కృష్ణ, ఏఎపి చైర్మన్ మల్లికా, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోకసభ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి, త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు, వివేకవంతమైన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటి రాంబాబు, ఇనుగంటి ప్రసాద్, వనమా శ్రీను, కల్లోజి నరసింహ, చల్లా పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ గఫర్, ఎస్కె బహదూర్, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్...




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ షేక్ బురాన్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులంలో బీఎస్సీ( ఎంపీసీఎస్, ఎంపీసీ, బిజెడ్సి) బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎ గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 24వ తేదీలోపు గురుకులంలో జరిగే స్పాట్ కౌన్సిలింగ్లో పాల్గొనగలరని తెలిపారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత వసతులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, ఆధునాధన లేబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్ తో పాటు ఎంప్లాయబులిటీ స్కిల్స్ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నేర్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9059490623, 8500006021,9392540836, 9951734877,9553131588 ను సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా ఎంపి రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కట్ చేసారు. అనంతరం స్వీట్లు పంచుకుని ఎంపీ రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ, ఓబిసి అధ్యక్షుడు ఆర్నే నాయుడు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నవీన్ రాథోడ్, భూక్య లచ్చు నాయక్, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరావు, కొరసా రమేష్, దేవరకొండ కిరణ్, మంద బాబు, పోతురాజు సుదర్శనం, మంద సురేష్, నరసింహారావు, నారపోగు నరసింహారావు, మంద దేవేందర్, రమేష్, హలవత్ రఘు, అమృ నాయక్, ముళ్లపాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధి నివారణ సాధ్యం

**– మండల ప్రాథమిక వైద్యాధికారి డా. వేముల**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సికిల్ సెల్ వ్యాధి లేదా సెల్ అనీమియా లేదా కొడవలి కణ రక్తహీనతను నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి తెలిపారు. ప్రపంచ సికెల్ సెల్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ ఎం రమాదేవి, ఎంపీడీవో ఆర్ రమాదేవి లు పాల్గొని సికెన్ సేల్ వ్యాధి నివారణపై విద్యార్థునులకు అవగాహన కల్పించారు. బోనకల్, రావినూతల గ్రామాలలో 40 సంవత్సరాలు నిండిన 500 మందికి సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు డా.వేముల స్రవంతి తెలిపారు. జూన్ 19



నుండి జూలై 3 వరకు మిగతా గ్రామాలలో సికెన్ సెల్ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాసంగులపాటి పద్మావతి హెల్త్ సూపర్వైజర్ దానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కొరకు విద్యార్థుల ఎంపిక

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని జానకీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో విద్యార్థుల ప్రవేశం కొరకు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. మండలంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులకు పలు క్రీడా విభాగాలలో టెస్ట్ నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 25, 26 తేదీలలో జిల్లాకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. జిల్లాస్థాయిలో మెరుగైన ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**బడిబాట పై సంస్కృతిక కార్యక్రమం**

బోనకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట



కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన పాటలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కళాకారుడు చేపల మడుగు కోటేశ్వరరావు బంక భద్రయ్య బానోతు రవి పరకాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట బైక్ ప్రచార యాత్ర ముగింపు

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 19 :**
మండల పరిది చెన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ చేపట్టిన బడిబాట బైక్ ప్రచార యాత్ర ను గురువారం కల్లూరు లో మండల విద్యాశాఖాధికారి పి నివేదిత ముగింపు పలికారు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీన ఖమ్మం అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ చే ప్రారంభించబడి నేటివరకు ఖమ్మం కొణిజర్ల వైరా తల్లాడ కల్లూరు మండలాలలో అనేక గ్రామాలలో ఈ బైక్ యాత్ర చేసి ప్రభుత్వ పాఠశాలలో లభించే సదుపాయాలు ప్రతీ ఒక్కరికి క్షుణ్ణంగా వివరించి ఆట పాటలతో కూడిన గుణాత్మక విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరానని తెలిపారు ఈ బడిబాటకు మంచి స్పందన లభించినది అని తెలిపారుమండల విద్యాశాఖ అధికారిని పి నివేదిత మాట్లాడుతూ స్వచంద బడిబాట బైక్ ప్రచార యాత్ర నిర్వహించి , అనేక గ్రామాలలో బడిబాట చేసిన సుధాకర్ దంతాల ను అభినందించారు.కల్లూరు మండల పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి %ంన%. చాంద్ సాహెబ్ మాట్లాడుతూ బడిబాట బైక్ యాత్ర ద్వారా మండలంలో సెలవు రోజుల్లో కూడా విద్యార్థుల



తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి ప్రచారం చేసిన సుధాకర్ ను కల్లూరు మండల పిఆర్టియు పక్షాన అభినందించారు. కల్లూరు మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొడిసాన విజయకుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద బడిబాట బైక్ యాత్ర ద్వారా మండలంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని కోరుతూ బడిబాట బైక్ యాత్ర చేసిన సుధాకర్ ను మండల యు టి ఎఫ్ పక్షాన అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పి నివేదిత పి డి వీర రాఘవయ్య, షేక్ చాంద్ సాహెబ్ కె విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**– ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఖమ్మం జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి సామినేని సత్యనారాయణ కి ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు మధ్యాహ్నం వర్కర్స్ యూనియన్ కార్మికురాలు కర్లపూడి లక్ష్మి. తెలగారపు కనకదుర్గ. నిమ్మటూరి కృష్ణవేణి. అల్లిక కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి గ్రామంలో అశోక్ డిజిటల్ స్టూడియో ప్రారంభం..

**–సిఐ,తాసిల్దార్ సంపత్ కుమార్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
కారేపల్లి జూన్17)మండల కేంద్రంలోని బస్టాండ్ స్టాంటర్లో నూతనంగా అశోక్ డిజిటల్ స్టూడియోను గురువారం ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్ డిసిసిబి బ్యాంక్ పక్కన కారేపల్లి జర్నలిస్ట్ బోడ



అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టూడియోను సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి,తహసీల్దార్ ఎస్.సంపత్ కుమార్, కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు,ఎస్సై బైరు గోపీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత తమ కాళ్లపై తాము నిలబడటం ఉపాధి ఎంచుకోవడం అభినందనీయమన్నారు. డిజిటల్ స్టూడియో రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని అందరి అభిమానం చురగొనాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్టూడియో అధినేత అశోక్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గోపాల్ నాయక్, హేమలత బాలాజీ,బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్ఆదెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# "ఎన్టీఆర్" విగ్రహం ఆవిష్కరణ

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా మండలం వైరా నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు తెలియజేయుమనవి ఏమనగా 21 .6.. 2025 శనివారం వైరామండల



ఖానాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయవలసినదిగా కోరడమైనది కావున అందరూ ఉదయం 10 గంటలకు హాజరై బహిరంగ సభలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం కలదు ఈ అగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, వాసిరెడ్డి నారామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, బక్కిని నరసింహులు, నారీ నర్సిరెడ్డి వారి చేతుల మీదుగా విగ్ర ఆవిష్కరణజరుగు తుందని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఇంచార్జ్ చెరుకూరి చలపతిరావు మండల అధ్యక్షులు సురేందర్, మరియు కార్యదర్శి గాలి రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి గుండ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు మండల కోశాధికారి చింతల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు మోతుకూరు వెంకటేశ్వరావు, మధుసూదన్ రావు, మాదినేని రామారావు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం

**వైరా సూర్య మేజర్ న్యూస్:**
స్థానిక వైరాలోని తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం, కాంగ్రెస్ అనుబంధ సంఘం, ఆధ్వర్యంలో. శ్రీకాకుళం శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ



సంక్షేమ సంఘం సేవా సంఘం కాంగ్రెస్ అనుబంధ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మరియు వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకట నర్సిరెడ్డి సమీక్షంలో శ్రీకాకుళం శ్రీనివాస్ కుటుంబానికి 5000 నగదు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం కాంగ్రెస్ అనుబంధ వైరా పట్టణ అధ్యక్షులు నారాయణరావు, అప్పారావు, మురళీకృష్ణ, వైరా మండల అధ్యక్షులు వెంకటేష్ భాస్కర్,వైరా పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీకాకుళం సుశీల నాగమణి సావిత్రి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రు పట్ల గ్రామంలో పర్యటించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర






**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 19 :**
మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో గురువారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సండ్ర వెంకట వీరయ్య పర్యటించి పలువురు కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి, మరి కొన్ని కుటుంబాల వారిని పరామ ర్శించారు ముందుగా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నెల్లూరి రామభద్రయ్య రమాదేవి దంపతుల కుమారుడు చిరంజీవి రమేష్ బాబు చిరంజీవి అనిత చౌదరి ల ఇటీవల వివాహం జరిగిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా అట్టి నూతన వధూవరులను దీవించి వారికి శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొక్కా వెంకటేశ్వరరావు కంటికి శస్త్ర చికిత్స చేపించుకోగా వారి ఇంటికెళ్లి అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఇటీవల ప్రమాదం కు గురైన పైళ్ళ మోహన్ రావు గృహం కి వెళ్లి వారిని పరామర్శించి తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు ఇటీవల తల్లాడ దగ్గర జరిగిన ప్రమాదంలో మృతి చెందిన తండ్రి కొడుకులు అయినా కొత్తపల్లి రాంబాబు క్రిశాంత్ ల చిత్రపటాలుకు నివాళు లర్పించి తగు న్యాయం జరిగే విధంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు అదేవిధంగా చంద్రుపట్ల గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యములతో మృతి చెందిన దొడ్డపునేని వీరమ్మ పోనుగుమాటి నరసమ్మ పోట్రు పుల్లయ్య చిత్రపటాల కుపూల మాలలు వేసి నివాళులు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కల్లూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గొల్లమండల ప్రసాద్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని శ్రీను, పార్టీ నాయకులు దొడ్డపునేని రవి, వల్లభనేని రవి, గోసు రమణయ్య, నెల్లూరి పుల్లయ్య, తన్నీరు శ్రీనివాసరావు, పైళ్ల రామారావు, నెల్లూరి లోకేశ్వరావు, గొల్లమండల వెంకటేశ్వర్లు, అంజారావు, పరిగడుపు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఇనపనూరు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

# దశదిన కర్మకు హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్య రాములు నాయక్

**సింగరేణి కారేపల్లి మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 17)మండల పరిధిలోని గెట్ రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ బాణోత్ సక్రాం భార్య బాణోత్ సరోజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం సరోజ దశదిన కర్మకు సరోజ చిత్ర పటానికి పూల మాలతో నివాళులర్పించిన వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్.వారి కుటుంబానికి తోడుగా ఉంటామాని అయిన అనరు.ఈకార్యక్రమంలో వారి వెంట వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల,మాజీ జడ్పీటీసీలు వాంకుడొత్ జగన్ నాయక్,ఉన్నం వీరేందర్,బాదవత్ బుజ్జి,మాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్,సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ లు అడ్డగోడ ఐలయ్య,బాణోత్ హిరాలాల్,మాజీ ఎంపీటీసీలు ధరవత్ పాండ్య నాయక్, ధర్మసోత్ శంకర్ మాజీ సర్పంచ్ లు లకవత్ లక్ష్మణ్, బాణోత్ శంకర్,భూక్య రంగారావు,రాంజీ, బాణోత్ మారు సక్ర,భూక్య రమణ,నాయకులు అడపా పుల్లారావు, అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు బాణోత్ రామ్మూర్తి,ఇమ్మడి తిరుపతి రావు, మెదరి టోనీ,బాణోత్ రాందాస్, కడియాల సుధాకర్,చందవత్ వినోద్, అజ్మీర వీరు, తోగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఏఐసిసి అగ్ర నాయకులు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలో నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు అధ్యక్షతన వి య్యం బంజర్ రింగ్ సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకును కత్తిరించి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, నాయకులు గూడూరు మాధవరెడ్డి, మాలోతు రాధాకృష్ణ, మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్,ఈడ కమలాకర్, గోగినేని రమేష్, శీలం వెంకటేష్ రెడ్డి, మల్లెల రాజా, గోదా చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెస్ట్ అవైలబుల్ పథకంలో ప్రవేశాలకు లాటరీ పద్ధతి లో ఎంపిక

**–షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి సంభందించి 1వ తరగతి డేస్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్ ప్రవేశాలకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక నేడు 20.06.2025 శుక్రవారం స్థానిక డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ ఎన్నెస్పీ క్యాంప్ నందు నిర్వహించడం జరుగుతుందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు, పేరెంట్స్ ఉదయం 10 గంటలకు 1వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు, మధ్యాహ్నం 2 గంటలకు 5వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు డి.పి.ఆర్.సి మీటింగ్ హాల్ కి హాజరు కావాలని కోరారు.

# కిడ్నీలు పాడై సిపిఎం సానుభూతి పరుడు హకీం మృతి



**వైరాటౌన్ సూర్య న్యూస్ ,జూన్ 19)**
మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరుడు సయ్యద్. హకీం(40) కిడ్నీలు పాడై మృతి చెందాడు. హకీం మరణ వార్త తెలుసుకున్న సిపిఎం మండల కార్యాదర్శి బాణాల.శ్రీనివాస్ రావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత ఉపాధ్యాయులు వనమా.సత్యం, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు ఎస్.కె.మౌలాలి, ఎస్.కె అబ్దుల్ రహెమాన్, ఎస్.కె.మజీద్ బి తదితరులు హకీం పార్థివ దేహాన్ని సందర్శించి,పార్టీ జండా కప్పి నివాళులు అర్పించారు. మృతుడు హకీం గతంలో సిపిఎం గ్రామస్థాయి కార్యకర్తగా పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పక్షవాతం,కిడ్నీల సమస్యతో బాధపడుతు,ఇంటి వద్దనే ఉంటు చికిత్స పొందుతున్నాడు. ఈ నేపధ్యంలోనే వ్యాది తీవ్రమై, చికిత్సకు తరలిస్తుండగా మృత్యువాత పడ్డాడు. హకీం అంత్యక్రియలు గురువారం పాలడుగు గ్రామంలో బంధు,మిత్రులు,కుటుంబ సభ్యుల నడుమ జరిగాయి.

# వైరాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వైరా సూర్య మేజర్ న్యూస్ః–**



బావి భారత ప్రధాని, భారత యాత్రికుడు నిరంతర శ్రామికుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర ప్రతిపక్ష నేత ప్రజల పక్షాన అధికార పక్షాన్ని నిలదీసే ప్రజా సేవకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను స్థానిక వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ఎల్ ఎస్ సి ఎస్ చైర్మన్, మాజీ మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిలి హరినాథ్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, బోళ్ళ గంగారావు, వైరా అసెంబ్లీ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, మచ్చ బుజ్జి, శ్రీరామనేని తిరుపతిరావు, బిసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, దార్నా రాజశేఖర్, బొర్రా గోవిందరావు, వీరంశెట్టి సీతారాములు, పువ్వాళ్ళ రాము, సూర్యదేవర శ్రీధర్, కర్నాటి హనుమంతరావు, కొల్లి రమేష్, పమ్మి వెంకయ్య, కాకాటి ఏసు, వైరా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, తెళ్ళురి వీరయ్య, తేజావత్ నాగేశ్వరావు, దురిశెట్టి నరసింహారావు, జోసెఫ్, ఏదునూరి కోటయ్య, లాలు, బుడిగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు సిపిఎం సభ్యుడు సయ్యద్ హకీమ్ అనారోగ్యంతోకన్నుమూత

**–నివాళులర్పించిన సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్బీు**
వైరా మండలం పాలడుగు గ్రామ సిపిఎం సభ్యుడు సయ్యద్ అకీమ్ (45) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు. పాలడుగు గ్రామంలో అకీమ్ భౌతిక కాయంపై సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. పాలడుగు గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ హకీమ్ భౌతికకాయంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. సయ్యద్ అకింకు నివాళులర్పించిన వారు సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ మజీద్ ,పాలడు గ్రామ సిపిఎం కార్యదర్శి షేక్ మజీద్ బీ, షేక్ రెహనా, షేక్ షైనాబీ , షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ మౌలాలి, షేక్ ఇబ్రహీం, సయ్యద్ జలీల్, షేక్ రహీం, షేక్ జాన్బీ, సైదా తదితరులు నివాళులర్పించారు.

## విశ్రాంత ఉద్యోగియాఖూబ్ కన్నుమూత

**-నివాళు లర్పించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు**



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
విశ్రాంత ఉద్యోగి మహమ్మద్ యాకూబ్ గత కొన్ని రోజుల నుండి శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ గురువారం ఆయన స్వగృహం లో కన్నుమూశారు . విషయం తెలుసుకున్న తోటి విశ్రాంత ఉద్యోగులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనముగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల పెన్షనర్ల సంఘ బాధ్యులు షేక్.వలీజాన్ , యన్.పెంటయ్య, జీ.సుబ్బయ్య, సామినేని వెంకటేశ్వరరావు, జీ.వీ కృష్ణారావు, రామకృష్ణ, యుండి. రఫీ, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కల్లూరు సూర్య న్యూస్ : జూన్ 19 :**
స్వర్ణక్క స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సంస్థ డైరెక్టర్ వలపర్ల రవి. గురువారం కల్లూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ లో నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ నిర్వహించారు ప్రతినెల కొంతమంది నిరుపేదలను గుర్తించి వారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడంలోనూ నిరుపేదలకు దుస్తులు పంపిణీలోనూ సంస్థ పరంగా సహాయ కార్యక్రమాలు వేగవంతం చేస్తామని దాతల సహకారంతో సత్తుపల్లి పట్టణంలోని ప్రముఖుల ద్వారా విరాళాలను సేకరించి నిరంతరం ప్రక్రియగా కొనసాగిస్తామని స్వర్ణిక స్వచ్ఛంద సేవ సంస్థ యొక్క లక్ష్యం నిరుపేదలు అంగవైకల్యం కలిగిన వారు వికలాంగులకు సైతం ఎల్లవేళలా సహాయ కార్యక్రమాలకు శ్రీకారం అందించడంలో ముందుంటుందని సమస్త డైరెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణికా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు కల్లూరు పట్టణ స్థానికులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన రెవెన్యూ సదస్సులు

**-భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలన్న తాహశీల్దార్ పులి సాంబశివుడు**

**-రెవెన్యూ అధికారుల సేవలు అమోఘం**




**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 19 :**
తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఎన్నడూ లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల గడువు నేటితో ముగియనున్నదని రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని మండలంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాహశీల్దార్ పులి సాంబశివుడు కోరారు ఎన్నో ఏళ్లుగా సమస్యల్లో లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు జూన్ 3 నుండి 20 వ తారీకు వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులలో రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు కానీ 20 వ తారీఖుతో రెవెన్యూ సదస్సుల గడువు ముగియడంతో ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే వెంటనే దరఖాస్తు చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం చేసుకోగలరని సూచించారు. ఇప్పటికే తమ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు ముగిసినట్లయితే మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయానికి వచ్చి రెవెన్యూ అధికారులను సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**-డిసిసి లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ,దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు.దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వదులుకోలేదు అని తెలిపారు.మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అద్యక్షులు – దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గడ్డం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు ,ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్,దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి,సక్రూ,ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు పకడ్బందీగా పోటీలు

**-సీఎంఓ రాజశేఖర్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే పోటీలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సీఎంఓ, ఫిట్ ఇండియా జిల్లా నోడల్ అధికారి రాజశేఖర్ తెలిపారు.మండలంలోని సింగారెడ్డి పాలెం,నేలకొండపల్లి లోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగారెడ్డి పాలెం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులను కంప్యూటర్ గురించి అడిగి తెలుసుకున్నారు.వారి సామర్థ్యాన్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వికలాంగులకు పునరావస కేంద్రంలో సందర్శిం చారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... జిల్లాలోని రాజేశ్వరపురం గ్రామంలో ఉన్న భవిత కేంద్రం ను, నేలకొండపల్లిలోని వికలాంగుల పునరావస కేంద్రంలో విలీనం చేసినట్లు ప్రకటించారు.జిల్లాలో వికాసం కేంద్రం గా పైలెట్ ప్రాజెక్టుగా నెలకొండపల్లిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వారికి అవసరమైన ఫిజియోతెరపి,వివిధ పరీక్షలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలోఈ నెల 21 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి లో స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 22వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ప్రకటించారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన పుస్తకాలు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.నేలకొండపల్లి ప్రవేశ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర అధికారులకు నివేదికను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి.బి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంలో ప్రజలకు నష్టం లేకుండా చూడాలి...సీపీఎం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామం నుంచి చింతపల్లి వరకు నిర్మిస్తున్న ఏడు కిలోమీటర్ల రహదారి నిర్మాణంలో కాచిరాజుగూడెం గ్రామంలోని పలు ఇళ్ళు దెబ్బతింటున్నాయని ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని రోడ్డు వెడల్పును కుదించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని తప్పనిసరి పరిస్థితులలో రోడ్డు నిర్మాణం చెప్పటాల్సి వస్తే నష్టపోయిన ఆస్తి విలువను బాధితులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో కాచిరాజు గూడెం గ్రామంలో గురువారం సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకులు పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ...ప్రజల ఆస్తికి నష్టం జరగకుండా రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.ఆస్తి నష్టం జరిగేటట్లు అయితే నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం ఎంపీఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం భాస్కరరావు,అద్దంకి వేలాద్రి,పొన్నం మురళి, కారుమంచి గురవయ్య, ఏలూరు నాగేశ్వరరావు,యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన ...

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, -రైతు భరోసా నిధులు మూడు, నాలుగు రోజుల్లో పూర్తి స్థాయిలో జమ,-కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి, కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో నర్సింహులగూడెం నుండి గైగోల్లపల్లి వరకు 2 కోట్ల 51 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు 60 లక్షలు, ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కోసం 60 లక్షలు మంజూరు చేశామని, ఇండ్లపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండకుండా కార్యాచరణ ప్రారంభించామని అన్నారు.పుర్య తండా గ్రామంలో పుర్య తండా నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు 76 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ తండాలో 21 సిమెంట్ రోడ్లను 45 లక్షల రూపాయలతో నిర్మించుకున్నామని అన్నారు. హైత్యతండలో జెడ్పీ రోడ్డు నుంచి హైత్యతండా వయా చింతల తండా వరకు కోటి 10 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు, పోచారం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం 3 బీటి రోడ్లు 4 కోట్ల 89 లక్షలతో నిర్మిస్తున్నదని అన్నారు.కూసుమంచి గ్రామం ఎస్సీ ప్రాంతంలో 38 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో కోటి 20 లక్షలతో ఇప్పటికే వివిధ అంతర్గత రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. కూసుమంచి నుంచి అనేక గ్రామాలకు లింక్ రోడ్లు ఇవ్వడం జరిగిందని, రావిచెట్టు తండా వరకు ఒక కోటి 65 లక్షలతో రోడ్డు నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా, 7.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 9 లక్షలతో త్రాగునీటి పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రజల దీవేనెలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు ఇచ్చే కార్యక్రమం గత 3 రోజుల క్రితం సీఎం చేతుల మీదుగా ప్రారంభించామని, రాబోయే మూడు, నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, సన్న వడ్లకు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.

ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నాలుగు విడతలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.అంతకుముందు మంత్రి, కూసుమంచి కి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -అంగన్వాడిలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి**
**-పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి**
**-ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖాన, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్ల నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు.

పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన

**-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని ఆచార్లగూడెం గ్రామం లో డబుల్ బెడ్ రూం ఇళ్లను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనమేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించామని తెలిపారు.ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి కేటాయింపు చేశామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఆయన అన్నారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,గ్రామ మాజీ సర్పంచ్ పులిమి నిర్మలారెడ్డి,నాయకులు నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న, పులివి వీరారెడ్డి,వడ్డే జగన్, లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**-పాలేరు డివిజన్ ప్రత్యేక అధికారి రమేష్**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రతి ఇంటి నిర్మాణ వివరాలు సంబంధిత పంచాయతీ కార్యదర్శి వద్ద ఉండాలని ఎప్పటికప్పుడు ఇంటి నిర్మాణాన్ని పర్యవేక్షించాలని పాలేరు ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో పాలేరు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డితో ఆయన పర్యటించారు. మొదటగా తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరుపేదలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సిబ్బంది సమయపాలన పాటించాలని వారు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ను త్వరితగతిన నిర్మించాలని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వద్ద ఇందిరమ్మ ఇంటి నిర్మాణ వివరాలు ఉండాలని లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఇంటి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణాన్ని చేపట్టే లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పథకం ( ఐకెపి ) ద్వారా రుణాలు ఇప్పించేందుకు సంఘాలతో మాట్లాడి రుణాలు ఇప్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ మిథున్ మరియు గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# దాతల సహాయం మరువలేనివి

**-గురునాథ రెడ్డి.**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
దాతల సహాయం మరువలేనివి అని బనిగండ్లపాడు ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి అన్నారు. గురువారం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్.. తనయుడు అవినాష్, పేద విద్యార్థుల కొరకు రూ.. 5వేలు నగదు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు. సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు కొనుగోలు చేసి... కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,చిన్నప్ప, సాంబయ్య, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో..ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు**

**-అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు.
ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీ మహిళ మృతి..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
పొలం పనులకు వెళ్ళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం ఢీ కొని మహిళ మృతి చెందిన సంఘటన తీగలబంజర గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు సైయాద్ గోరిబి (55) పొలంలో పనిచేయటానికి వెళ్ళుతున్న క్రమంలో సింగరాయపాలెం గ్రామానికి చెందిన సత్తెనపల్లి సాయికృష్ణ మోటార్ సైకిల్ పై పల్లిపాడు వైపు వెళుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ నడుసుకుంటు వెళ్ళుతున్న గోరిబీ నీ వెనక నుండి బలంగా ఢీ కొట్టగా రోడ్ పై పడింది.అమే తల రోడ్డు కు బలంగ తగలటం తో కొంత సేపటికి స్పృహ కోల్పోయింది.వైద్యం కోసం ఖమ్మం తరలించిన అమే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమార్తెలు భర్త జానిమియ పిర్యాదు చేయగా ఎస్సై సూరాజ్ కేసు నమోదు చేసి విచారిస్తునామని తెలిపారు.

# విద్యుత్ పోల్ టాక్స్ సమస్యపై డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన

**-రాష్ట్ర కేబుల్ అసోసియేషన్ నాయకుల బృందం**

**-ఎలక్ట్రికల్ ఎస్ ఈ ని పిలిచి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి విద్యుత్ పోల్ టాక్స్ సమస్యపై వినతి పత్రం అందించిన రాష్ట్ర కేబుల్ ఆపరేటర్లు,జిల్లా కేబుల్ ఆపరేటర్ల నాయకుల బృందం.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... కేబుల్ ఆపరేటర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఖమ్మం ఎలక్ట్రికల్ ఎస్ ఈ తో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ ప్రస్తుతం కేబుల్ ఆపరేటర్లు లను ఇబ్బంది పెట్టవద్దని సిఎండి మౌలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు రమ్మి సురేష్ మాట్లాడుతూ... ఈ ఫోన్ టాక్స్ పూర్తిగా పోయేంతవరకు కేబుల్ ఆపరేటర్లో కలిసి పనిచేయాలని తెలియజేశారు. యూనియన్ పరంగా భవిష్యత్ కార్యాచరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కేబుల్ వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి ఆపరేటర్ సహకరించి సాధించుకునే వరకు పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేబుల్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పమ్మి సురేష్,జిల్లా నాయకులు కన్నెబోయిన సీతారామయ్య,గంజికుంట్ల వెంకన్న,దోమలపాటి రమేష్,గుర్రం వెంకటేశ్వర్లు,బాల నాగేశ్వరరావు,డివిజన్ నాయకులు మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ

**-జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**ఖమ్మం (సూర్య బ్యూరో)**
:రైతుల ఖాతాల్లో 301 కోట్ల 31 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3 లక్షల 6 వేల 920 మంది రైతులకు 301 కోట్ల 31 లక్షల 64 వేల 598 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.

# వైద్య సిబ్బంది ఆరోగ్య సమాజ స్థాపనకు అంకిత భావంతో పనిచేయాలి





## విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దు..

## ప్రతి గిరిజన పల్లెల్లో సికిల్ సెల్ అనిమీయా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి..

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం ఆదివాసి,గిరిజన కుటుంబాల పిల్లలకు రక్తహీనత వ్యాధి వారసత్వం ద్వారా (సికిల్ సెల్ అని మియా) వచ్చే అవకాశం ఉందని, కనుక అటువంటి లక్షణాలు కలిగి ఉన్న గిరిజన కుటుంబాల పిల్లలను గుర్తించి రక్త నమూనా పరీక్షలు నిర్వహించి వెంటనే వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఏజెన్సీలో వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని,ఆరోగ్య సమాజానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ అనిమియా(రక్తహీనత) దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు, ఐటీడీఏ పీవో బి, రాహుల్ తో కలసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు.సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తుందని మానవుని శరీరంలో ఎర్ర రక్త కణాలు 120 రోజులకి నశించి తిరిగి కొత్త రక్త కణాలు తయారు అవుతాయని,ఈ వ్యాధి సోకిన వారికి 20 రోజుల కు ఎర్ర రక్త కణాలు చనిపోయి మన శరీరం అంతా వ్యాప్తి చెంది రక్తహీనత, విపరీతమైన నొప్పి, చేతులు కాళ్లు వాపు, ఇన్ఫెక్షన్లు రావడం, పెరుగుదలలో జాప్యం జరగడం, దృష్టి సమస్యలు, అవయవ నష్టం, అంధత్వం, తీవ్రమైన చాతినొప్పి గుండె జబ్బులు, అల్సర్ వంటి వ్యాధులు సంభవిస్తాయని, త్వరగా గుర్తించి సరైన చికిత్సలు చేసుకుంటే ఎటువంటి ఎ టువంటి ప్రాణాపాయం ఉండదని అయన అన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు పాటించాలని, ముందుగానే సికిల్ సెల్ అనిమీయ టెస్టింగులు చేయించుకోవాలని , వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు.ఐటీడీఏ పీవో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గిరిజనుల ఆరోగ్యం పట్ల అందించిన సేవలను బట్టి భారత దేశంలో రికార్డు స్థాయిలో మన జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని, ఈ సందర్భంగా వారిని కలెక్టర్ అభినందించారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో ఈ వ్యాధి పట్ల ప్రతి గిరిజన పల్లెల్లో ప్రజలకు అవగాహనకల్పించాలని సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులు ఎక్కువ శాతం మూఢనమ్మకాలను నమ్మి సరైన వైద్యం చేయించుకోలేరని వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ వైద్య సిబ్బందికి ఆదేశించారు.అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గిరిజన పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వము ఇటువంటి కార్యక్రమము రూపొందించడం సంతోషంగా ఉందన్నారు.జూలై 2023 నుండి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, 2047 సంవత్సరం నాటికి ట్రైబల్ ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు శోక కుండా ముఖ్యంగా సికిల్ సేల్ అనిమీయ వ్యాధిని పారదోలడానికి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం అభినందించారు. 0 నుండి 40 సం, ల లోపు ప్రజలకు, గిరిజనులకు ఆలస్యం చేయకుండ స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని సూచించారు. ఆదివాసి పల్లెల్లో అపరిశుభ్రత వలన దోమలు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గిరిజన గ్రామంలో దోమల మందు పిచికారి చేయాలని, మంచినీరు సరిగా లభ్యం గాని గిరిజన గుడాలలో వారికి తప్పకుండా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి స్కానింగ్ టెస్ట్ లు నిర్వహించాలని తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ చేసే రుగ్మతల సమూహమని, హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని, అసాధారణమైన హిమోగ్లోబిన్ మొలిక్యుల్స్ అణువుల వలన వారసత్వంగా సంక్రమించే ఒక రుగ్మత అని, ఇది ఎర్ర రక్త కణాలను కొడవలి లేదా చంద్రవంక ఆకారంలోకి మారుస్తుందని, సికిల్ కణాలు ఒంగే గుణాన్ని తక్కువగా కలిగి ఉంటాయని అందువలన చిన్న రక్తనాళాల గుండా వెళు తున్నప్పుడు అవి పగిలిపోయి విచ్ఛిన్నమైపోతాయని, దీని ఫలితంగా ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గి రక్తహీనతకు దారితీస్తుందని ఆయన అన్నారు. ఈ వ్యాధి సంక్రమించకుండా ఉండాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా నీటిని పుష్కలంగా తాగాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, హిమోగ్లోబిన్ కు మేలు చేసే పండ్లను ఎక్కువ శాతం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు. ఈ విధంగా జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఆయనఆయన పేర్కొన్నారు.. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి గురించి ముందస్తు చర్యలు చేపట్టడానికి 130 గ్రామపంచాయతీలలో క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి టెస్టింగ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నామని, గిరిజన గ్రామాలలో ఉండే గిరిజన యూత్ యువకులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల సహకారముతో ప్రతి గిరిజన గ్రామంలో అవగాహన కల్పించి అందరికీ సికిల్ సెల్ అనీమియా టెస్టులు నిర్వహించి భవిష్యత్తులో గిరిజన కుటుంబాలలో ఎవరికి ఈ వ్యాధులు సంక్రమించకుండా మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్, ఏసీఎంవో రమణయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏడిఎం హెచ్ ఓ డాక్టర్ చైతన్య, సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి మధుకర్, ఆర్ ఎం ఓ రాజశేఖర్ అన్ని శాఖల అధికారులు వైద్య సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈ నెల 21న ఇల్లందులో కాంగ్రెస్ బహిరంగ సభ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావాన్ని పూరించేందుకు ఈనెల 21న ఎమ్మెల్యే కో కనకయ్య ఆదేశాలమేరకు నియోజకవర్గ స్థాయి బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ దానియేలు తెలిపారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.పట్టణంలోనీ జెకె కాలనీ సమీపంలోని, సింగరేణి గ్రౌండ్లో సాయంత్రం 4. గంటలకు సభ జరుగుతుందని , పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన తెలిపారు.ఈ బహిరంగ సభకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలోనీ ముఖ్య నాయకులు వార్డుకి 100 మంది చొప్పున తరలించాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేసిన మండల యూత్ అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచర్ల హరీష్ కుమార్ కేక్ కత్తిరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణి చేసారు.హరీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకను ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పేద ప్రజల మధ్య నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంచామన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిగా చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ నాయకుల కోరికని హరీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మాదుగుల నాగరాజు, పసుపులేటి పవన్, పనితీ లక్ష్మణ్, షేక్ అఖిల్, మైకు శీను తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల, పాలకవర్గాలకు జరగనున్న ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు రైతుల బాగోగుల కోసం ఒకే దఫా రూ 2 లక్షల రుణమాఫీ, రూ 12000 లు రైతు భరోసా, రైతు బీమా, సన్నధాన్యం క్వింటాకు రూ 500ల బోనస్, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు, సబ్సిడీ విత్తనాలు, వంటి చర్యలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ ధరపై వంటగ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెల్ల రేషన్ కార్డుపై ఉచితంగా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని గ్రామ గ్రామాన విస్తృతంగా తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ, మున్సిపల్, సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎల్డీఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్విఆర్ కె ఆచార్యులు, చింతా నాగరాజు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి



మధుసూదన్ రావు, వాసు మల్ల సుందర్రావు, శనగ రామచందర్, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, ధారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, పాకలపాటి రోశయ్య చౌదరి, బాలాజీ నాయక్, బండి నాగరాజు, అరిగే గోపి, సాంబయ్య, హమాలీ సంఘం నాయకులు మీసా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి : వి.రమేష్ బాబు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక పిఎస్ హెచ్ఎం పోస్టు మంజూరు చేయాలని టిజిటిటిఎఫ్ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు వి.రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. పండిట్,పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి,న్యాయం చేసిన తరహాలోనే యస్.జి.టి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అన్ని అర్హతలు ఉండి,25 సంవత్సరాల పై బడిన సర్వీసు ఉన్న సీనియర్ ఎస్జిటిలకు పదోన్నతులలో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఎస్జిటిలు తీవ్ర పనిభారం, ఒత్తిడికి గురైతున్నారని, సినియర్ ఎస్జిటి ఉపాధ్యాయుల స్కేల్,ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ స్కేల్ దాటి పోయిందన్నారు. పదోన్నతి అనేది యస్.జి.టి ఉపాధ్యాయులకు హెూదా మాత్రమేనని, పీ ఎస్ హెచ్ఎం పదోన్నతి వలన ఒక ఇంక్రిమెంట్ మాత్రమే ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలు సవరించి, ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ ఎం పోస్ట్‌తో పాటు, ప్రతీ 10 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండేలా చూడాలని, 60 మంది వరకు విద్యార్థులు ఉండే స్కూల్ లో కేవలం ,ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటేఎలా అని బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు ప్రశ్నిస్తు న్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్‌సిని ప్రకటించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి సి.పి.యస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. మిగిలిన పండిట్ పిఈటి లను, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న పండిట్, పీఇటి లను అప్గ్రేడ్ చేయాలని కోరారు. వివిధ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ నెల 21 న నిజాం పేటలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



**ఇల్లందు, సూర్య, (మేజర్‌న్యూస్)–** ఇల్లందు మండలంలోని నిజాంపేట గ్రామంలో ఈ నెల 21న రోటరీ క్లబ్ అఫ్ ఖమ్మం సెంట్రల్ ఆర్ఐ డిస్ట్రిక్ట్ 3150, హైదరాబాద్ యం ఎన్ జె క్యాన్సర్ వైద్యశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత ముందస్తు గర్భకోశ, రొమ్ము, నోటీ క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ఆర్టిఎన్. కందుల కొండల్ రావు, ప్రాజెక్ట్ స్పాన్సర్ ఆర్టిఎన్. పోటు ప్రసాద్ రావు కుటుంబ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ వైద్య శిబిరానికి 19 నుంచి 65 ఏళ్ల మహిళలు హాజరు కావచ్చని పేర్కొన్నారు. అదేవిదంగా ఖమ్మం శరత్ మ్యాక్సి విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి క్యాటరాక్ట్ అవసరమైన పేదవారికి ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాన్సర్ వైద్యశిబిరంలో డయాబెటీస్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, లివర్ ఫంక్షన్ ప్రొఫైల్, రేనల్స్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ వంటి 57 రకాల పరీక్షలు చేయబడునన్నారు. ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో రావాలని కోరారు.

# ఈ నెల 29,30న ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరాలు


## కరపత్రాలు, బ్యానర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా శిబిరములు నిర్వహించబడుచున్నవి. ఈ ఆరోగ్య శిబిరముల గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తన కార్యాలయంలో కరపత్రములు, బ్యానర్లు గురువారం విడుదల చేసారు. ఈ ఆరోగ్య శిబిరము భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి,లో ఈనెల 29, అదేవిధంగా 30 తేదీ దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడునని తెలిపారు.ఈ శిబిరములో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డా.వి. జయభారతి, సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ యం. మధుమోహన్ రెడ్డి నిపుణులైన వైద్యులచే నిర్వహించబడును.ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య సేవలందించబడునని,ఈ శిబిరం నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సహకారం, సలహాలతో నిర్వహించబడుతుందని రెడ్ క్రాస్ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు వారికి ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## సీఎంపిఎఫ్ కమిషనర్‌కు మెమరాండం అందజేసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్‌న్యూస్)–** కొత్తగూడెం ఏరియా లో పనిచేయుచున్న సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికుల సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ సెటిల్మెంట్ సమస్యలను పరిష్కరించాలని సీ.ఎం.పి.ఎఫ్, కమిషనర్ కనకమ్మను గురువారం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కలిసి మెమరాండం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికుల సీ.ఎం.పి.ఎఫ్, క్లెయిమ్స్ కొరకు సి.కేర్స్ యాప్ ద్వారా అప్లై చేయడం వల్ల బాగా కాలయాపన జరుగుతుందన్నారు. అలా కాకుండా త్వరత గతిన పూర్తి చేసే విధంగా, సెటిల్మెంట్ అయిన నగదు మొత్తాన్ని వెంటనే వారి బ్యాంకు ఖాతాలో జమ చేసేలా చూడాలని కోరారు. కాంట్రాక్టర్ ప్రతి రెండు సంవత్సరాల కు ఒకసారి మారడం వలన కాంట్రాక్ట్ కార్మికుల ఖచ్చితమైన రికార్డులు లేకపోవడం వలన సి.కేర్స్‌లో చిన్న తేడా ఉన్న మరల రిటన్ పంపడం వలన బాగా ఆలస్యం అవుతున్నదన్నారు. కార్మికుల అన్ని ప్రైవేట్ బ్యాంకులను సి.కేర్స్ లో అనుమతి అనుమతించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సీ.ఎం.పి.ఎఫ్, నిధుల బ్యాలెన్స్ వివరాలను ప్రతి సంవత్స రం అప్డేట్ చేసి సంబంధిత డిపార్ట్మెం ట్ వారికి అందజేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల మొబైల్‌లో వారి వివరాలు ఎప్పటికప్పుడు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం పిఎఫ్ కమిషనర్ ను వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. సమస్యల పై సానుకూలంగా స్పందించిన కమిషనర్ కనకమ్మ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# రూ. 7700.87 కోట్లు రుణ ప్రణాళిక – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ.7700.87 కోట్లు లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు.వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 2025–26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిష్కరించారు.వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ 54వ పుట్టినరోజు వేడుకలు పట్టణ కన్వీనర్ మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %–% "రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. దేశంలో ఐక్యత, సామాజిక న్యాయం, యువత భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమైనదన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ఆయన దేశ ప్రజల హృదయాలను గెలుచుకున్నారని, త్వరలోనే కాంగ్రెస్ పునర్వైభవం సాధించి దేశానికి గౌరవం తీసుకొస్తుంది" అని అన్నారు. ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ దీర్ఘాయుష్మడిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, షేక్ నయీూన్, మాజీ కౌన్సిలర్ ఎం.ఎ. రజాక్, మాజీ కౌన్సిలర్ కాసుల వెంకట్, మద శ్రీ రాములు, షేక్ అబ్దల్ సలాం, షేక్ నీసర్, మాజీ కౌన్సిలర్ తంగేళ్ళ లష్మణ్, మాజీ కౌన్సిలర్ పల్లపు లష్మణ్, మాజీ ఎంపీటీసి భద్రం, దావుద్, ఉస్మన్, బాధవత్ కోటేష్, సంగు యాదాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ,ఓబీసీ కార్మికులకు 42% వాటా కల్పించాలి

## కార్మికులు రక్షణతో బొగ్గు ఉత్పత్తి తియ్యాలి

## సకినాల సమ్మయ్య



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా పీవీకే 5లో బీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యం లో గని మేనేజర్, కార్మికులను గురువారం కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమెరిశెట్టి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ సింగరేణి కంపెనీ లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించుటకు ప్రతి కార్మికుడు తన వంతు కృషి చేయాలన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పతి చేయాలని, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పార్ టాన్ యూజీ లో తగ్గించి ఉత్పత్తిని పెంచాలని, కార్మికులు రక్షణతో బొగ్గు ఉత్పత్తి తియ్యాలని కోరారు.అదేవిధంగా కార్మికులకు 2024-2025 లో ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలను మేనేజ్మెంట్ వెంటనే ప్రకటించాలన్నారు. మైన్ లో యాక్టింగ్ బేస్డ్ ప్రమోషన్స్ లో బీసీ,ఓబీసీ కార్మికులకు 42% వాటా కల్పిస్తూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలి అని కోరారు. అనంతరం గని కార్మికులను కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి బీసీ, ఓబీసీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని మేనేజ్మెంట్ దృష్టి తీసుకువెళ్ళి పరిష్కరించే దిశగా పోరాడుతాం అని తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి,రమేష్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేంద్రబాబు,వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,ఏరియా బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య,మరియు బీసీ, ఓబీసీ నాయకులు ఎస్.నాగేశ్వరరావు, విజయగిరి.శ్రీనివాస్, ఈశ్వరయ్య,ఏం.రామకృష్ణ, మహేష్,సాంబమూర్తి,కుసానా.నరేందర్, కమల్, ఐ.శంకర్, వి.సాంబమూర్తి, ఎస్.శ్రీనివాస్, వై.శ్రీనివాస్, ఎస్.సంపత్, పివికే- 5 గని కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

## అన్నీ ఏరియాలలో జరిగే ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** ఈ నెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగ రేణి సంస్థ వ్యాప్తముగా ఘనంగా నిర్వహించాలని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025 వేడుకల ఏర్పాట్లపై అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో అయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్, డైరెక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు అన్ని ఏరియాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2025 సంధర్భముగా సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొనేలా చూడాలని తెలిపారు. అనంతరం ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి : పి.డి.ఎస్.యు






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన ధర్నా నిర్వహించారు. తదనంతరం కొత్తగూడెం డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చిందని, హామీలు నెరవేర్చకుండా కొత్తగా బస్ పాస్ చార్జీలను పెంచుతూ ఉత్తర్వులు జారీచేసిందన్నారు. బస్సు పాస్ చార్జీల భారం పూర్తిగా విద్యార్థుల మీద పడుతున్నదని .20 కిలోమీటర్ల పరిధిలో బస్సు పాస్ ఛార్జ్ రూ 400 ఉంటే అది ఇప్పుడు రూ 600కు చేరుకుందన్నారు. మూడు నెలల బస్ పాస్ రూ 1200 ఉండగా అది రూ 1600 కు చేరుకుందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులపై అదనంగా 25% భారం పడటమే గాక ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నదన్నారు. స్కాలర్షిప్, రియంబర్మెంట్స్ రాక విద్యార్థులు ఇప్పటికే అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు అన్న చందంగా,కొత్తగా బస్ పాస్ చార్జీలు పెంచడం ప్రభుత్వం సరైన నిర్ణయం కాదని, తక్షణమే పెంచిన బస్సు పాస్ చార్జీలను వెనక్కు తీసుకుని విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి పి. వెంకటేష్, జిల్లా నాయకులు కిరణ్, నాయకులు వీరన్న, పవన్, నవీన్, చరణ్, వివేక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్రక్టివ్ సెక్షన్, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ

## మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్ బృంద సభ్యులతో భద్రతపై అవగాహన సదస్సు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** గనులలో ప్రమాదాలను జరగకుండా భద్రతపై అవగాహన కలిగించుట కొరకు ఇంట్రక్టివ్ సెక్షన్ ను గురువారం ఇల్లందు క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్ టి.ఆర్. కన్నన్ ఆదేశానుసారం కొత్తగూడెం రీజియన్ ( కొత్తగూడెం ఏరియా, మణుగూరు ఏరియా, ఇల్లందు ఏరియా) అధికారులతో గనులలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని వారికి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఇంట్రక్టివ్ సెక్షన్, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ ఇస్తూ, సేఫ్టీ పై సజెషన్స్ ను ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ బృంద సభ్యులను పుష్పగుచ్ఛంతో సింగరేణి సంస్థ వివిధ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అలాగే విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల నిమిత్తమై రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భద్రతపై అవగాహన పెంచుటకు హాజరైన అధికారులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారు వివరించారు అలాగే డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారు కూడా భద్రతపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం దిలీప్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ( మెకానికల్) మాట్లాడుతూ మైన్స్, ఉపరితల గనులలో వాహనాలు నడిపినప్పుడు స్పీడ్ లిమిట్ ఉండాలని అలాగే బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలు కూడా తప్పక స్పీడ్ లిమిట్ ను పాటించాలన్నారు. మెకానికల్ ఎక్విప్మెంట్ వాడేటప్పుడు మెటీరియల్ టూల్స్ యొక్క ఎక్స్పైరీ డేట్, వాటి సామర్థ్యత ఎంతవరకు ఉంటుందో తెలుసుకొని వాటి ఎక్స్పైరీ సమయంలో వాటిని రీప్లేస్మెంట్ చేస్తూ ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చని అలాగే పరికరాలను వినియోగించేటప్పుడు వాటి ఇన్స్టాలేషన్ పద్ధతులను తప్పక తెలుసుకొని అమర్చాలని అలాగే మైన్స్ ఉపరితల గనుల ఆవరణంలో తిరిగే వాహనాలను తప్పక మెయింటెనెన్స్ వర్క్ చేయించాలని తద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) సనత్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించిన తర్వాత వాటి వివరాలను తెలిపే ఫీఫ్ బ్యాక్ మీటింగ్లను నిర్వహించాలని తద్వారా అవగాహన వలన ఇంప్లిమెంటేషన్ చేసిన పనులను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం కమలేష్ కుమార్ వర్మ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) మాట్లాడుతూ మైన్స్, ఉపరితల గనులలో సూపర్వైజర్స్ స్టాఫ్ సరిపడా ఉండేలా చూసుకోవాలని అలాగే ఎస్ఓపి లను తప్పక పాటించాలని ఎక్విప్మెంట్ క్వాలిటీని తప్పక పరీక్షించాలని అలాగే మైన్స్, ఉపరితల గనులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కూడా ఒకేషనల్ ట్రైనింగ్ చేయించి పనులు చేసినట్లయితే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలియజేశారు, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి కి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం ఆనంద్ వేల్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజనీర్లను ఎప్పటికప్పుడు షార్ట్ ఏజ్ లేకుండా ఫుల్ ఫీల్ చేసినట్లయితే ఎలక్ట్రికల్ సెక్షన్ లో ప్రమాదాలను అరికట్టవచ్చని కావాల్సినంత అధికారులు లేనట్లయితే ప్రమాదాలు జరుగుటకు అవకాశం ఉందని అన్నారు, సీనియర్లు రిటైర్మెంట్ దగ్గరగా ఉన్నందున జూనియర్లను సీనియర్లతో ట్రైనింగ్ సెక్షన్స్ను రెగ్యులర్ గా నిర్వహించి వారికి ట్రైనింగ్ ఇప్పియ్యాలని అలాగే ట్రైనింగ్ సెషన్స్ లను ఇంప్రూవ్ చేయాలని క్రిటికల్ సిచువేషన్ లలో సెకండ్ ఆప్షన్ థింగ్స్ లను క్రియేట్ చేసుకుని వాటిని ఇంప్రూవ్ లో చేయాలని ముఖ్యంగా లోటు సిస్టంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. అనంతరం అశోక్ కుమార్, డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎస్ఓటు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ వర్కర్స్, మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంటేషన్ ను తప్పక పాటించాలని రూఫ్ లను సైడ్ లను తప్పక తనిఖీ చేయాలని తద్వారా రూపాల్ సైట్ ఫాల్స్ జరక్కుండా ఉంటాయని అలాగే మైన్, ఉపరితల గనులలో ఉద్యోగులను పని స్థలాలకు తీసుకెళ్లే వాహనాలను తప్పక తనిఖీ చేయాలని, ప్రమాదాలను జరగకుండా ఉండుటకు ట్రైనింగ్ ప్రోగ్రాం లను ఎక్కువ సంఖ్యలో నిర్వహించి అధికారులను వారి సూపర్వైజర్లను అప్రమత్తంగా ఉండేలా చూడాలని టీం వర్క్ ఇంప్రూవ్ చేయాలని ఎస్ఓపి లను రివ్యూ చేస్తూ భద్రతతో కూడిన ఉత్పత్తి చేయాలనీ అన్నారు. సంబంధిత అధికారులతో గనులలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకుని వారికి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు నిర్వహించిన ఇంట్రక్టివ్ సెక్షన్ పై, సేఫ్టీ స్టేటస్ పై రివ్యూ లను, సేఫ్టీ పై సజెషన్స్ ను హాజరైన అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ అధికారులు జిఎం కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు, జిఎం మణుగూరు ఏరియా డి. రామచందర్, ఇల్లందు ఏరియా వి.కృష్ణయ్య, జిఎం (సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాసరావు, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కేజీ తివారి, జిఎం (ఈ,ఎం) ఓసిపీస్ డివిఎస్ సూర్యనారాయణ, జిఎం (ఈ,ఎం) యుజి మైన్స్ రఘురాం రెడ్డి,జిఎం (ఈ,ఎం) వర్క్ షాప్స్ ఫ్రెజరాల్డ్, జిఎం (ఈ,ఎం) తిరుమల రావు, జిఎం (ఈ,ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర్ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలోని ఉన్నతాధికారులు అధికారులు పాల్గొన్నారు.